RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
నవంబర్ : 26 మంగళవారం సంపుటి : 28 సంచిక : 277



2లో

## రేషన్ మాఫియా పాలిట సింహం స్వప్నం లా అర్బన్ సీఐ సురేష్

# మీ కోసం సమావేశ మందిరానికి భూమి పూజ



### - పాల్గొన్న ఎమ్మెల్యే కందుల, సబ్ కలెక్టర్ త్రివినాగ్

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 25) :స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మించనున్న మీకోసం భవనానికి సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ తోకలిసి ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. సమావేశాల అవసరాల నిమిత్తం 55 లక్షల రూపాయల ఎంపీ నిధులతో భవనాన్ని నిర్మిస్తున్నట్లు సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ తెలిపారు. జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించుకునేందుకు నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చిరంజీవి,కమీషనర్ నారాయణ రావు, సీఐ సుబ్బారావు,టీడీపీ నాయకులు జవ్వాజి రామాంజుల రెడ్డి,కనిగిరి బాల వెంకట రమణ, మొద్దు వెంకటరెడ్డి, ఖాన్, బాలుడు, శేఖర్,రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్డు ను కమ్మేసిన చిల్ల చెట్లు



అగ్ని న్యూస్,తర్లుపాడు (నవంబర్ 25): మండల కేంద్రం తర్లుపాడు కు తుమ్మలచెరువు, కలుజువ్వలపాడు, జగన్నాధపురం, మంగళకుంట, ఓబాయిపల్లి, లక్ష్మక్కపల్లి,నాతనాంపల్లి గ్రామ ప్రజలు రావాలంటే రహదారి అధ్వాన్నంగా తయారైంది. తర్లుపాడు లోని మండల కార్యాలయాలలో పనులు ఉంటే ఇదే మార్గంలో రావాల్సిన పరిస్థితి అంతే కాకుండా తర్లుపాడు గ్రామం రైతులు ,ఇదే రోడ్డు మార్గంలో పొలం వెళ్లాల్సిన పరిస్థితి. అయితే ఈ తారు రోడ్డు గుంతలను తలపిస్తూ అధ్వానంగా ఉంటే మరోపక్క రోడ్డును ఇరువైపుల చిల్లచెట్లు 2లో

# వీరభద్ర స్వామి ఆలయంలో

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ముత్తుముల



అగ్ని న్యూస్,కంభం (నవంబర్ 25): మండలంలోని తురిమెళ్ళ గ్రామంలోని వీరభద్ర స్వామి ఆలయంలో కార్తీక సోమవారం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని వీరభద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు ఘన స్వాగతం పలికి, పూలమాల శాలువాలతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాదా సుభద్ర, మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ, గ్రామ నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కేదారేశ్వరుని కి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే అన్నా



2లో

## రేషన్ మాఫియా పాలిట సింహం స్వప్నం లా అర్బన్ సీఐ సురేష్

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 25): రేషన్ మాఫియా ఆగడాల పై అర్బన్ సీఐ సురేష్ ఉక్కుపాదం మోపారు. పోలీసు చర్యలపై ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గిద్దలూరుమండలంలో గత కొన్ని నెలలుగా ఇష్టానుసారంగా పగలు రాత్రి తేడా లేకుండా రేషన్ మాఫియా రేషన్ బియ్యాన్ని ఇతర ప్రాంత మిల్లులకు తరలిస్తున్నారనే సమాచారం అందుకున్నపోలీసులు రేషన్ మాఫియా కి చెక్ పెట్టడానికి డేగ కన్ను తో సమయం కోసం వేచి ఉన్నారు. ఆదివారం రాత్రి గిద్దలూరు మండలం ఆదిమూర్తిపల్లె సమీపంలో అక్రమంగా తరలిస్తున్నరేషన్ బియ్యం వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. గిద్దలూరు కొత్తకోట రేషన్ షాపుల నుంచి అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలించేందుకు ప్రయత్నిస్తుండగా అందిన సమాచారం మేరకు పోలీసులు రేషన్ బియ్యాన్ని స్వాధీన పరుచుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ వాహనంలో రేషన్ షాప్ కి ప్రభుత్వం వారు ఇచ్చే సీల్ వేసి ఉన్న రేషన్ బియ్యం బస్తాలు కూడా దర్శనమిచ్చాయి.పూర్తివివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

## గుంతల రోడ్డు ను కమ్మేసిన చిల్ల చెట్లు

మొదటి పేజీ తరువాయి

కమ్మేసి రాకపోకలకు వాహనదారులకు కష్టం గా మారింది. మరి మూల మలుపుల వద్ద ప్రమాదం పొంచి ఉందని వాహనదారులు కింద పడి గాయాల బారిన పడిన సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయని ఆయా గ్రామ ప్రజలు తమ గోడును వెళ్ళబుచ్చుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు చేపించి, రోడ్డుకు ఇరువైపులా చెట్లను తొలగించాలని కోరుతున్నారు.

## కేదారేశ్వరుని కి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే అన్నా

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,తర్లుపాడు (నవంబర్ 25): మండలం లోని కేతగుడిపి గ్రామం లో వెలసిన శ్రీ గంగ పార్వతి సమేత కేదారేశ్వర స్వామిని కార్తీక సోమవారం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు దర్శించుకున్నారు. నాల్గవ సోమవారం పురస్కరించుకొని కేదారేశ్వర స్వామి కి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. దేవస్థాన అర్చకులు వేదమంత్రాల తో ఆశీస్సులు అందించారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో కేతగుడిపి సర్పంచ్ దూదేకుల పెద్ద మస్తాన్, చేవుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ ఓయస్డీ వెంకట రమణ తో భేటీ అయిన బీజేపీ నేత కృష్ణారావు



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 25) : రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు, ఓ ఎస్ డి ఆకుల వెంకటరమణ ను మార్కాపురం లోని ఆయన స్వగృహంలో బిజెపి మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు ఆదివారం రాత్రి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయడం, వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం, మెడికల్ కాలేజీని పూర్తి చేయడం వంటి ప్రధాన సమస్యలను కూటమి ప్రభుత్వం చేయగలిగితే ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పాటు చేసుకుంటుందని అన్నారుమంత్రి లోకేష్ కి ప్రాధాన్యత గల అంశాలపై సూచనలు ఇచ్చి, ప్రభుత్వాన్ని మరింత ఉన్నతంగా పాలన చేసేందుకు మీలాంటి అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా కృష్ణారావు, వెంకటరమణ కు విజ్ఞప్తి చేశారు.



## మండల యూటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 25): ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల మహాసభ మార్కాపురం మండల శాఖ అధ్యక్షులు పి.అల్లూరి రెడ్డి అధ్యక్షతన ప్రాంతీయ కార్యాలయం నందు జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెన్నా వెంకటరెడ్డి మాట్లాడుతూ.. మన ఉద్యమ నేతలు దాచురి రామిరెడ్డి, అప్పారి వెంకటస్వామి, మైనేని వెంకటరత్నం, చెన్నుపాటి లక్ష్మయ్య ల త్యాగాల ఫలితంగా ఈరోజు ఉపాధ్యాయులు ఎన్నో రాయితీలు పొందుతూ ఉత్తమ జీవితాన్ని గడుపుతున్నారని వారి సేవలను ఎప్పుడూ మరువలేమని అన్నారు. జిల్లా కార్యదర్శి ఎన్నికల పరిశీలకులు పి ప్రభాకర్ మాట్లాడుతూ 117జి ఓ వలన ప్రాథమిక విద్యావ్యవస్థ నిర్వీర్యమైనదని , దీనిని రద్దు చేయాలని , బదిలీలు, ప్రమోషన్ నిర్వహించాలని, ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మార్కాపురం డివిజన్ సిపిఎస్ కన్వీనర్ వినుకొండ రాజేష్ మాట్లాడుతూ సి పి ఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. తదనంతరం మార్కాపురం మండల ప్రధాన కార్యదర్శి పి. వెంకటేశ్వర్లు సంవత్సర నివేదికను, అలాగే కోశాధికారి రామకృష్ణ ఆర్థిక నివేదికను సమర్పించారు.ఈ కార్యక్రమంలో నూతన మార్కాపురం మండల కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ గౌరవ సలహాదారులు గా జి. గురుస్వామి, కే నాగరాజు,వై.సుబ్బారెడ్డి, గౌరవాధ్యక్షులుగా పి.అల్లూరిరెడ్డి, అధ్యక్షులుగా పి. జయరామిరెడ్డి, సహాధ్యక్షులుగా షేక్ మునీర్ బాషా, సహాధ్యక్షురాలు పి.రమాదేవి, ప్రధాన కార్యదర్శి గావి.రాజేష్, కోశాధికారిజి.రామకృష్ణ, మహిళా కార్యదర్శి గా కే.విశ్వ జ్యోతి, సి పి ఎస్ కన్వీనర్ఎ.పాండురంగస్వామిలు ఎన్నికయ్యారు. మండలంలో ఉన్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, సీనియర్ నాయకులు యుటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు. నూతన కమిటీ సభ్యులను పలువురు అభినందించారు.

## పేకాట శిబిరం పై మెరుపు దాడి



అగ్ని న్యూస్,పెద్దారవీడు (నవంబర్ 25): మండలం లోని శివపురం గ్రామ పొలాల్లో పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు దాడి చేశారు. ఎస్ఐ అనిల్ కుమార్ నేతృత్వంలో పోలీసులు పేకాట శిబిరం పై దాడి చేసి శివాపురం గ్రామానికి చెందిన ఆరు మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 2,609 నగదు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఎంతటి వారైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో నిరంతరం పోలీసుల పర్యవేక్షణ ఉంటుందని మఫ్టీలో ఉంటూ గ్రామంలోని విషయాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని తెలియజేశారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు





అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 25): స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన సైబర్ నేరాలు, డ్రగ్స్ వాడకం, మహిళలపై జరుగుతున్న నేరాల గురించి యువత తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సబ్ ఇన్స్పెక్టర్ సైదు బాబు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైదు బాబు మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ క్రైమ్ గురించి అవగాహన కలిగి ఉండాలి అని అన్నారు. సైబర్ క్రైమ్ గురించి, వాటి బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యక్తుల గురించి, వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పేర్కొన్నారు. మార్కాపురం 2 టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ రాజ మోహన్ రావు మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరిగే సైబర్ క్రైమ్ గురించి విద్యార్థులకు సవివరంగ వివరించారు. విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. యువత ముఖ్యంగా విద్యార్థి దశలో తెలిసి తెలియని వయస్సులో డ్రగ్స్ అలవాటు చేసుకుని వారి ఆరోగ్యాన్ని తద్వారా కుటుంబ సమస్యలతో చేజేతుల పాడు చేసుకోవడం మంచిది కాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదివిన అనేక మంది మంచి ఉన్నతమైన స్థాయిలో ఉన్నారని వారు విద్యార్థి దశ నుంచి మంచి ప్రవర్తనతో మెలిగారని పేర్కొన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థి దశ నుంచి ఉన్నతమైన లక్ష్యాలతో ఎటువంటి చెడు ప్రవర్తన లేకుండా సన్మార్గంలో నడవాలని వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చేలా సమాజంలో మెలగాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరితో సోదర సోదరీ భావనతో ఉండాలని ఎదుటివారిని తమ సోదరి సోదరులుగా భావించాలని తెలియజేశారు.ప్రతి ఒక్కరూ సమాజం పట్ల బాధ్యతతో మెలగాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎన్ వెంకటేశ్వర్లు,పాఠశాల ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

# నాటు సారా బట్టీల పై దాడులు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (నవంబర్ 25): మండలం లో నాటు సారా బట్టీలపై ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. మండలం లోని బిళ్ళగొంది సమీపంలో రేగులపల్లి ప్రాంతంలో దాడులు చేపట్టారు. దాడులలో సిద్ధంగా ఉన్న 250 లీటర్ల నాటు సారాను ధ్వసం చేశారు. ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు నాటు సారాను తయారు చేయడం సేవించడం వంటి కార్యక్రమాలను చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా నాటు సారా తయారు చేస్తుంటే వివరాలు తెలియజేయాలని ఆయన కోరారు. దాడులలో నాలుగు ప్లాస్టిక్ డ్రమ్ములను స్వాధీనం చేసుకున్నారు.

## సోమిశెట్టి వెంకటేశ్వర్లు కు అభినందనలు తెలిపిన తెదేపా నాయకులు



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 25): కర్నూలు యం ఆర్ సి ఫంక్షన్ హాల్ నందు తెలుగుదేశం పార్టీ సీనియర్ ఆర్యవైశ్య నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు ను మార్కాపురం టీడీపీ నాయకులు అభినందించారు. సోమవారం రెండవ పర్యాయం కర్నూలు పట్టణ అభివృద్ధి అధారిటీ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా ప్రకాశం జిల్లా టీడీపీ ప్రధానకార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ వారికి శాలువా, పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చీదేళ్ళ నాగేశ్వరావు,ఆలంపల్లి వెంకటేశ్వర్లు,బొంతల అమర్,నాగరాజు తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## వెలుగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలి



### - సిపిఎం నాయకులు బాల నాగయ్య డిమాండ్

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 25): వెలుగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని సిపిఎం నాయకులు బాల నాగయ్య డిమాండ్ చేశారు.రెండవ రోజు సోమవారం మహాసభలో పలు తీర్మానాలు చేయడం జరిగిందని అన్నారు. మండలంలోని పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని, నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని అమలు చేయాలని, కటాఫ్ డేటను నేటి వరకు పొడిగించాలని సిపిఎం మహాసభలు తీర్మానం చేశారు. మార్కాపురం గుండ్లకమ్మ పరిసర ప్రాంత గ్రామాలకు లిఫ్ట్ ఇరిగేషన్ వెంటనే అమలు చేయాలని కోరారు. మండలంలో భూమిలేని పేదలకు,వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వ భూమిని పంచాలని డిమాండ్ చేశారు. మిర్చి కొనుగోలు కేంద్రాన్ని మార్కాపురం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. గజ్జలకొండలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ని గజ్జలకొండలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ని ఏర్పాటు చేయాలని , తర్లుపాడు రైల్వేస్టేషన్లో అన్ని ట్రైన్లను ఆపాలని, మార్కాపురం ప్రాంతంలో గొర్రెలు మేకల పెంపకం దారుల పై ఫారెస్ట్ అధికారులు చేస్తున్న దాడుల్లో వెంటనే ఆపాలని మహాసభ తీర్మానం చేసింది. మండలంలోని అన్ని గ్రామాలలో దళితులకు స్మశాన స్థలాలను కేటాయించాలని మహాసభలో తీర్మానం చేయడం జరిగింది. అనంతరం సిపిఎం పార్టీ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ మండల కార్యదర్శిగా గుమ్మ బాల నాగయ్య, కమిటీ సభ్యులుగా తురక ఏడుకొండలు, మురికిపూడి బాల శేషయ్య, జమ్మల నాగరాజు, గంగిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, పేట్ల లక్ష్మయ్య, వేరువ పాపిరెడ్డిలతో కమిటీ ఏర్పాటు చేశారు.

## కేతగుడిపి లో మార్మోగిన శివన్నామస్మరణ




అగ్ని న్యూస్, తర్లుపాడు(నవంబర్ 25): మండలంలోని కేతగుడిపి లో కార్తీక మాసం నాల్గవ సోమవారం శివన్నామ స్మరణతో మార్మోగిపోయింది. గంగా పార్వతీ సమేత కేదారేశ్వర స్వామి వారి దేవస్థానం శివాలయంలో కార్తీకమాసం నాలుగు సోమవారం స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమ పూజ కార్యక్రమాలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అర్చకులు రంగావర్జల రాము శర్మ, రాఘవ శర్మ దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


# సర్వసభ్య సమావేశం వాయిదా

- బిల్లులు పెట్టాలని సర్పంచుల ఆవేదన
- గ్రామాల అభివృద్ధి కి తమ బిల్లులు పెట్టాలన్న సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు డి మస్తాన్
- పారిశుధ్య కార్మికులకు కూడా జీతం పెట్టలేని పరిస్థితి ఏర్పడింది


సర్వ సభ్య సమావేశం వాయిదా వేస్తున్నట్లు ప్రకటిస్తున్న ఎంపీపీ


ఎంపీపీ కి వినతిపత్రం అందజేస్తున్న తర్లుపాడు మండల సర్పంచ్ లు


గ్రామాలలో అభివృద్ధికి కుంటూ పడకుండా బిల్లులు పెట్టాలని అడుగుతున్న సర్పంచ్ సంఘం అధ్యక్షులు డి పెద్ద మస్తాన్


ఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్ ని తమకు 18నెలల జీతం వేయాలని వేడుకుంటున్న పారిశుధ్య కార్మికులు

అగ్ని న్యూస్,తర్లుపాడు (నవంబర్ 25): మండలం లో ఉన్నటువంటి 16 పంచాయతీల సర్పంచులు తమ గ్రామ పంచాయతీ లను అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రజలకు మౌలిక వసతుల కల్పన కు పనులు చేయాలన్న పంచాయితీ బిల్లులు సకాలంలో కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు డి మస్తాన్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో సర్పంచులకు చిల్లి గవ్వ రాకుండా కరెంటు బిల్లులంటు ప్రభుత్వమే గ్రామ పంచాయతీ డబ్బులను తీసుకొని పంచాయతీ అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలిగించిందన్నారు. కనీసం ఇప్పుడున్న ప్రభుత్వం లోనైనా పంచాయతీ సక్రమంగా వచ్చి సహకరిస్తుందని అనుకుంటే గత ప్రభుత్వ ధోరణి అవలంబిస్తున్నట్లుగ ఉందంటూ మండల సర్వసభ్య సమావేశాలు ఎందుకు అని తర్లుపాడు మండలంలోని గ్రామ సర్పంచులు అందరు ముక్త కంఠంతో ఎంపీపీ భూలక్ష్మి కి ఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్ కు తమ వినతి పత్రం అందజేశారు. మరోపక్క ఇప్పటివరకు పంచాయతీలో పలు రకాల అభివృద్ధి పనులు చేశామని, ప్రజలకు అవసరం అయ్యే త్రాగునీటి సమస్యలను, శానిటేషన్ వంటి పనులు నిరంతరం వివరించారు. మండల సర్వసభ్య సమావేశంలో ప్రతిపాదించే మా గ్రామ పంచాయతీల అభివృద్ధి పథకాలను ఈ ప్రభుత్వమైనా సకాలంలో అందించి గ్రామ పంచాయతీల పురోగతికి బాటలు వేస్తుందని ఆశ భావం వ్యక్తం చేస్తూ మండలంలోని సర్పంచ్ లందరు పేర్కొన్నారు. అంతే కాకుండా నాలుగేళ్ల ముడుపు గ్రామ పంచాయితీ కి చెందిన పారిశుధ్య కార్మికులకు 18 నెలలు గా జీతం వేయలేదని ఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్ కు తమ గోడు తెలుపుకున్నారు.ఎంపీపీ భూలక్ష్మి సర్వసభ్య సమావేశం వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం ఎంపీడీఓ చక్రపాణి మాట్లాడుతూ అన్ని పంచాయితీ లో మీరు చేసిన పనులను పరిశీలించి సత్వరమే బిల్లులు పడేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తర్లుపాడు మండల అధికారులు,వైస్ ఎంపీపీ కందుల సుజాత,తర్లుపాడు మండల సర్పంచ్ లు తాటికొండ ఆంజనేయులు, జాన్ రత్నం,పల్లెపోగు వరాలు, దర్భేసుల మీరయ్య,శిఖామని, గాయం శ్రీనివాసరెడ్డి, గంటా వెంకటరెడ్డి, ఎంపీటీసి లు దేవిరెడ్డి పార్వతి, వన్నెబోయిన అంకమ్మ,రేగుల అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.




అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# మానవత్వంతో స్పందించిన హృదయాలు

## - శబాష్ తహసిల్దార్ అంటున్నా మండల ప్రజలు
## - తహశీల్దార్ బాల కిశోర్ నేతృత్వంలో వైద్యశాలకు తరలింపు
## - వీరయ్యపాలెం కరుణా వృద్ధాశ్రమంలో చేర్చిన వైనం

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (నవంబర్ 25): పట్టణం లోని జాతీయ రహదారి పరిసరాలలో గల ఆంజనేయస్వామి గుడి ప్రక్కన  కుటుంబీకులు గోప్యంగా ఓ ముదుసలి అవ్వను వదిలి వెళ్లారు. ఈ విషయంపై సోమవారం ఉదయం అచేతనంగా రోడ్డు ప్రక్కన గల ఆంజేనేయస్వామి గుడి ప్రక్కన నిస్తేజంలో పడి ఉండి.మల,మూత్రాలు విసర్జింజి,మాటలు రాని మూగ రోధనతో విలపిస్తున్నా ఆ ముదుసలి అవ్వ దుర్భర పరిస్దితిపై అధికారులు స్పంధించారు. మానవత్వం పరిమళించిన స్దానిక తహశీల్దారు అల్లారి బాలకిశోర్  విషయం తెలుసుకుని ఉదయం నుండి  దాదాపు అయిదు గంటల పాటు అవ్వ బాగు కోసం కుమారుడిలా తపించారు, సేవలందించారు. రోడ్డుమీద నిర్జీవంగా పడివున్న ఆ అనాధ అవ్వను ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్యశాల సూపరింటెండెంట్ దేవరాయాదిత్య సహాకారంతో వైద్యసేవలు అందించారు. అనంతరం మనం రూరల్ డెవలప్ మెంట్ సొసైటి అధ్యక్షులు సయ్యద్ షాబీర్ హుసేన్ ,యస్ యస్ ఆర్ ట్రస్ట్ అధ్యక్షులు కంచిబాల సుబ్రమణ్యం సహాయ సహాకారాలతో కురిచేడు మండలం వెస్ట్ వీరాయపాలెంలోని కరుణా ఆనాధ వృధ్ధుల ఆశ్రమంలో చేర్చేందుకు సిద్దమయ్యారు.కరుణా ఆనాధవృధ్ధుల నిర్వహకులు కాశయ్య తో సంప్రదించి ఆయనను యర్రగొండపాలెం పిలిపించి,స్దానిక తహశీల్దారు అల్లారి బాలకిశోర్ ,వైద్యశాల సూపరిండెంట్ యాదిత్య సంస్ద సభ్యుల సమక్షంలో ఆ అనాధ అవ్వను ఆశ్రమానికి అప్పగించారు.ఈ సందర్భంగా తహశీల్దారు అల్లారి బాలకిశోర్ మాట్లాడుతు వృధ్ధాప్యంలో తల్లి దండ్రులను భారంగా చూడకూడదని, మన బాధ్యతగా భావించాలని అన్నారు.ఈ సేవా కార్యక్రమంలో విఆర్ ఓ ధానం, విఆర్ ఓ యల్లయ్య,ముస్లీం యూత్ సొసైటి అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ ,విజయ్ ఫౌండేషన్ అధ్యక్షులు సంద్రపాటి విజయ్ కుమార్ ,పాత్రికేయ మిత్రులు పాల్గోన్నారు.





## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి - ముగ్గురికి గాయాలు





అగ్ని న్యూస్, కంభం (నవంబర్ 25) : బేస్తవారిపేట మండలం శాంతి నగర్ వద్ద సోమవారం తెల్లవారు జామున 5 :55 గంటలకు అమరావతి టు అనంతపూర్ నేషనల్ హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదం లో ఒకరు మృతి చెందగా,మరో ముగ్గురు గాయాల పాలయ్యారు. ట్రాక్టర్ ను వెనుక నుండి కారు ఢీ కొట్టడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. మృతుడు కర్నూలు వాసి ఇమ్రాన్ ఖాన్ గా గుర్తించారు. మృత దేహాన్ని గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.



## అర్ధనారీశ్వర అలంకరణలో జగదాంబ మాత

అగ్ని న్యూస్,మార్కాపురం(నవంబర్ 25) : శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి వారి దేవస్థానం లో కార్తీక మాస నాలుగవ సోమవారం పురస్కరించుకొని అర్ధనారీశ్వర అలంకరణ లో శ్రీ జగదాంబ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు తేజ శర్మ అమ్మవారి మూలవిరాట్ ను నేత్రపర్వంగా అలంకరించారు. కార్తీక మాసం లో చివరి సోమవారం కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో మార్కండేశ్వరుని, జగదాంబ మాత ను దర్శించుకునేందుకు బారులు తీరారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆంజనేయ శర్మ అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఓ ఈదుల చెన్నకేశవ రెడ్డి కార్యక్రమాలు పర్యవేక్షించారు.



# నేడు రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్న ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (నవంబర్ 25): రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నేటి ఉదయం 10 గంటలకు యర్రగొండపాలెం లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ నివాళులు అర్పిస్తారు అని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపాయి. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గం లోని ఐదు మండలాల జెడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీ లు,సర్పంచులు, ప్రజాప్రతినిధులు,వైసీపీ మండల కన్వీనర్లు,వైసీపీ నాయకులు, వైసీపీ లోని వివిధ విభాగాల సభ్యులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని కార్యాలయం వర్గాలు తెలిపాయి.

# ఎంఈఓ-2 గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు





అగ్ని న్యూస్,కంభం(నవంబర్ 25) మండల ఎంఈవో-2 గా టి.శ్రీనివాసులు నూతనంగా బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంఈవో-2 కె.శర్వాణి మార్కాపురం మండల విద్యాశాఖాధికారి గా బదిలీపై వెళ్లగా, మార్కాపురం మండల విద్యాశాఖ కార్యాలయం నుండి శ్రీనివాసులు కంభం మండలానికి బదిలీపై వచ్చారు. ఎంఈఓ-1 మల్యాద్రి, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు కొండలరావు, సిఆర్పీలు మురళీ మోహన్, శైలజ , మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి, శాలువ,పూలమాలతో సన్మానించారు.



# రెడ్డి కార్తీక వన భోజన మహోత్సవం లో పాల్గొన్న డా.కందుల గౌతమ్ నాగి రెడ్డి



అగ్ని న్యూస్, ఒంగోలు (నవంబర్ 25): జిల్లా లోని మల్లవరం వద్ద ఉన్న కందుల ఓబులరెడ్డి గుండ్లకమ్మ జలాశయం నందు సోమవారం జరిగిన రెడ్ల కార్తీక వన భోజన మహోత్సవంలో మార్కాపురం కి చెందిన కందుల ఓబులరెడ్డి వైద్యశాల అధినేత కందుల గౌతమ్ నాగిరెడ్డి పాల్గొన్నారు. రెడ్డి కుల అభ్యుదయం గురించి , దేశ విదేశాల్లో వివిధ రంగాల్లో రెడ్లు సాధించిన విజయాల గురించి, రెడ్ల వెనుకబాటు తనం గురించి , రేజర్వేషన్ల వల్ల అవకాశాలు కోల్పోయి ఆర్థికంగా అణగారిన , అట్టడుగు వర్గాల రెడ్ల అభ్యున్నతి కోసం , ఆర్థికంగా , సామాజికంగా అభివృద్ధి చెందిన రెడ్డి సమాజం తీసుకోవలసిన చర్యల గురించి క్లుప్తంగా మాట్లాడారు. విద్య , వైద్య , ఉద్యోగ , ఉపాధి రంగాల్లో రెడ్లకు తోటి రెడ్లు సహకారం అందించాలని కోరారు . ఈ సందర్భంగా రెడ్డి జనాభ్యుదయం సంఘం కార్యనిర్వాహక వర్గం వారు గౌతమ్ నాగిరెడ్డి ని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)